# తీరని ఆకలి



బాసిరెడ్డి

ఆ రోజు కాలేజీ గ్రౌండ్స్‌లో క్రొత్త వాతావరణము అలుముకొంది కొందరు యువజనులు, విద్యార్థులు ఆసక్తిగా ఏదో చర్చించుకొంటున్నారు

అది భారత విప్లవ యువజన సంఘము ప్రభావమే తన ఇరవై అయిదవ రాష్ట్ర మహాసభలను తిరుపతిలో జరుపుకోనుంది దాని తాలూకు ఏర్పడిన చిన్న సమావేశమిది

చాలా మంది వెళ్ళడానికే నిశ్చయించుకున్నారు సభకు కాదు తిరుపతికి. ఆ సంఘం జిల్లా నాయకుడు ప్రకాష్ చిన్న వుపన్యాసం ఇవ్వాలనుకొన్నాడు కాబోలు, కాలేజీ ముందున్న ఎత్తైన స్టేజి నదిరోహించాడు ఆవేశంగా వుపన్యసించటంలో ఈయన మహాఎక్స్పర్ట్ అది చూచి కొందరు ఈలలు వేయసాగారు కొందరు ఆనందంతో గంతులు వేస్తున్నారు కాస్సేపటికి కాస్త సద్దుమణిగింది మైక్ లేకుండానే వుపన్యాసం ప్రారంభించాడు

"మైడియర్ ఫ్రెండ్స్" చాలా బిగ్గరగా అరిచాడు

"ఇరవై రెండవ తేది అంటే ఎల్లుండి మనము తిరుపతి వెళ్తున్నాం'

"ఎందుకు?" చెయ్యెత్తి ప్రశ్నించాడు

"తిరుపతి చూడటానికి, మహాసభలో సన్మానం కోసము కాదు"

"ఎందుకంటే, పేదప్రజల కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వుద్యమం లేవదియాలి' చివర్లో చెయ్యెత్తి అరిచాడు మళ్ళీ అలాగే "హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మనీ పెంచాలి?"

"ఐబిసి విదార్థులకు - విద్య, ఉద్యోగావకాశాలివ్వాలి." ఆవేశం ఆకాశాన్నంటింది ఆలోచన పాతాళానికి దిగజారింది ఆలోచన కందుబాటులో వున్న 'వట్టి మాటలు కట్టి పెట్టోయ్ గట్టిమేల్ తలపెట్టవోయ్" అన్న శ్రీగురజాడ మాటలు కూడ మటుమాయమయ్యాయి మళ్ళీ సోదె అదే

"కడుపుకు కూడు లేక, కట్టడానికి బట్టలేక, ఉండటానికి ఇల్లు లేక అలమటించి పోతున్న బడుగు వర్గాల వారిని ఉద్ధరిస్తానని వాగ్దానం చేసి, ఇపుడేం చేశాడు?" చాలా బిగ్గరగా ప్రశ్నించాడు కొందరు ప్రోత్సహిస్తున్నట్లు చప్పట్లు చరిచారు

అగ్నికాజ్యం పోసినట్లయ్యింది నాయకుని వుపన్యాసం కట్టలు తెగిన వరద వలె వుంది గొంతు జీరవోయింది. ఒక్కొక్కరే నిష్క్రమించసాగారు విధిలేక ముగిస్తున్నట్లు ముగిస్తూ "మైడియర్ ఫ్రెండ్స్! రేపు బయలుదేరే ట్రియిన్‌కే మనమిక్కడి నుంచి బయలుదేరుతున్నాము " "భారత్ విప్లవ యువజన సంఘం" "వర్థిల్లాలి" "ధర్మారావు" (ముఖ్యమంత్రి) "డౌన్ డౌన్" మళ్ళీ అన్నారు కొందరు తికమక ధర్మారావు" వర్థిల్లాలి అని నాలుక్కరుచుకున్నారు

సభ ముగిసింది

★ ★ ★ ★

"అమ్మా! కొంచెము పెట్టమ్మా" ఆకలితో అడిగింది ప్రమీల. "ఒద్దు బుజ్జీ! అన్నయొచ్చే-టైమయ్యింది. మధ్యాన్నము కూడ తినుండడు అన్నముంటుందేమోనని ఆశతో వస్తాడు ఈ పూటకి గంజి తాగావు కదమ్మా! .... ఉ ( . పడుకో పో" ఆప్యాయంగా లాలిస్తూ చెప్పింది ఆ ఏడేళ్ళ పసిపాపకి తల్లి. అన్న మీద మమకారంతో నో, అమ్మ అంటే భయంతో నో ఆకలిని చంపుకోడానికి ప్రయత్నిస్తోంది ఆ పసి హృదయం. అన్నము

"అవున్రా మన లాంటి పేదోళ్ళకి గంజినీళ్ళు కాక మెతుకులెక్కడివి పొద్దున్నించి అన్నం తిన్లేదు ఈ పసిబిడ్డ" అంటూ చిన్నగా ఏడుస్తున్న ఆ పాపని ఒళ్ళోకి తీసుకుంది తాను ఏడవసాగింది కాస్త సానుభూతి లభించే సరికి పాప ఇంతవరకు అణుచుకున్న బాధ తీరేలా తల్లి గుండెలపై గట్టిగా ఏడుస్తోంది రమేష్ నొచ్చుకున్నాడు పాపను

'గుర్తొచ్చినపుడల్లా ఆకలెక్కువవుతోంది చితికిన చాప ఒకటేసుకొని అతుకుల గుడ్డ పేలిక కప్పుకొని మూలుగుతూ పడుకొంది.

"ప్రమీలా మీ అన్న అరటి పళ్ళు తెచ్చాడే" అమ్మ పిలిచింది ఆకలితో నకనకలాడిపోతున్న లేత శరీరం గబగబ వచ్చి అమ్మ చేతిలో వున్న అరటి పళ్ళు అట్టేలాక్కుంది గబగబ తినటం కాస్త అసహ్యంగా కనిపించిందేమో రమేష్ లెంపకాయ కొట్టాడు కాస్త కోపంగానే.

"ఏందిది, ఇంత అసహ్యంగా, ఎన్నడూ కూడే తిన్నట్టు" అని అరిచాడు

క్షమించమన్నట్టుగా చూస్తూ ఒళ్ళోకి రమ్మని చేతులు చాచాడు. కంటిలో నీరు కారుతున్న ఆ చిన్ని మొహం ఎంతో అందంగా, నవ్వుతోంది ఎండలో వానలా వుంది అన్నయ్య ఒడిలో ఒదిగింది చిన్నారి చెల్లిని ఎత్తుకొని ప్రేమతో ముద్దు పెట్టాడు

"నీ బుద్ధే ఇంత ముందావేశ పడ్డావు తర్వాత బాధ పడ్డావు" అంది తల్లి నవ్వుతూ "అమ్మా నాన్నెప్పుడొస్తాడు"

"ఏమోరా! ఈసారి పంట బాగొస్తే బాబుగారు భూమి మనకే ఇస్తారట్రా" భూమిలో పండే పంటలో సగం వారికిస్తే చాలు

"ఏమో నాకు నమ్మకం లేదు"

"ఛ! అదేం రా ఇంతకు ముందు మనకు ఈ ఇల్లు ఇచ్చింది ఆయనే."

"ఆ ( అందరూ ఇలాగే వుంటారా?" అంటూ పైకి చూస్తూ" అందుకే మేము మనలాంటోల్ల భూముల కొసం వుద్యమం లేవదీస్తున్నాం ఎల్లుండే తిరుపతిలో మీటింగ్. రేపు సాయంత్రం వెళ్తానమ్మా."

"వచ్చేటప్పుడు వీలైతే నాన్న వున్న వూళ్ళో దిగి నాన్నను కలిసే వస్తానమ్మా"

ఆ తండ్రికి రమేష్ అంటే ఆరవప్రాణం ఒక్కగానొక్క కొడుకు కాబట్టి అంత ప్రేమ వారిద్దరి మధ్య వుంది తల్లి డబ్బు లివ్వబోతే అక్కర్లేదని చెప్పాడు.

* * * *

అది సుమారైన రైల్వే స్టేషను. పెద్ద పెద్ద ఎక్ప్రెస్‌లు కూడా రెండు, మూడు నిముషా లాగుతాయి ట్రెయిన్ అయిదు గంటలకి వుంది విద్యార్థులు యువకులు ఒక్కొక్కరే స్టేషన్ చేరుకొంటున్నారు అలజడి సందడి రానురాను పెరుగుతూవుంది ప్రతి గుంపులో జోకులు పేలి పోతున్నాయి కొందరు గట్టిగా అరుస్తున్నారు. కొందరు అర్థమైన బండ బూతులతో కొందరు నాయకుల్ని తిడుతున్నారు వారినిచూసి ఇంకొందరు ప్రోత్సహిస్తున్నట్టు నవ్వుతున్నారు నాలుగున్నర అవుతూనే సంఘ నాయకుడు ప్రకాష్ స్టేషన్‌కు వస్తున్నాడు వాని ముందు "ఝుర్ఝునకన ఝునారే ఝునకు ఝున ఝునారే" అని పాడుతూ స్టెప్పు లేసుకుంటూ, ఈల లేసుకుంటూ వస్తున్నారు. అవధులు లేని సంతోషమది బ్రేకు-ల్లేని బండ్లలాంటివారు వారు రైలు వచ్చేముందుగా గంట కొట్టడానికి ఓ స్టేషన్ గుమాస్తా వచ్చాడు మహాసముద్రంలో ముంత నీరు కలిసినట్టు ఆ ఈలలు కేకలలో గంట శబ్దం లీనమైంది. మైమరిచి గంతులేస్తున్నారు కొందరు. అవసర మున్న ప్రయాణీకులు తప్ప చాలా మంది ప్రయాణాన్ని విరమించు కొన్నారు.

"ఒరే మనకు దడిసి కొందరు. వెనక్కు పోయార్రా"

వారిలో మన హిస్టరీ లెక్చరర్ కూడా వున్నాడ్రా" అంటూ ఒకడు నవ్వాడు" ఒకవేళ ఎక్కడానికి ట్రై చేసినా ఎక్కనిస్తేగా"

"అదెలారా" సందేహంగా అడిగాడొకడు.

## తీరని ఆకలి

"ఏముంది ప్రతి పెట్టి ముందూ దారికడ్డంగా వుండి పెట్టి ఫుల్ సార్ అంటే సరి"

"అసలే ముసలమ్మ మొగుడు, ఇదేదో అశోకుని దండయాత్రలా వుంది. అనుకుని వెనక్కు పోతాడు" అన్నాడో యువకుడు

"అశోకుని దండయాత్ర కాదు బాబు ఘోరి దండయాత్ర" అని వినపడింది. ఓ అనుభవ పూర్వకమైన గొంతులాగ వుందది.

అందరూ వెన్కు చూశారు

వెనుక హిస్టరీ లెక్చరర్ ఖంగు తిన్నారు.

"సారీ సార్! కూర్చుందురు రండిసార్" ఇందాక ఎక్కకుండా చెయడానికి ప్లాన్ చెప్పిన విద్యార్థి స్టేషన్‌లో వున్న ఒక బెంచి చూపిస్తూ

సమయ మాసన్న మయ్యింది స్టేషన్ నిండుగా నల్ల తలకాయలలో దట్టంగా నల్లగా కారడవిలా వుంటె వరదలా వచ్చి ఆగిందా రైలు. నది సంద్రంలో గండిపడ్డ ఒడలో కెళ్ళే నీటి వలె వెళ్ళారు ఈ

> # కత్తుల గుప్పిట్లో
>
> -డా. సి. నారాయణ రెడ్డి
>
> కత్తుల గుప్పిట్లో
> కాలం ఊపిరి పీలుస్తూంది
> మెత్తని చిరునవ్వుతో
> పాపం ఆ చిరునవ్వుకి
> ప్రతిక్షణం మరణం
> జననం చిరునామాతో

యువకులు పేర్చినట్టు నిండుకున్నారు పెట్టిల నన్నిటిని ప్రయత్నించి ఫలము లేదన్నట్టు రైలు ప్రక్కగా వెళుతున్నాడు టి సి. స్టేషన్ మాష్టరు దగ్గరికి కాబోలు.

"ఒరే ఎవర్‌గ్రీన్ హీరో వెళుతున్నాడ్రా"

"వీడాడపిల్లల్ని టికెట్టడగడంట."

"ప్రైవేటుగా అడుగుదామనుకున్నాడేమో"

"వీళ్ళు ఒకతే తగుల్కొందిరా. దానికెపుడూ ఫ్రీనే"

"అందుకే నేమో మన కాలేజి దగ్గర టీట్లు కొడుతుంటాడు"

"మొన్న నేనొచ్చేటపుడు టికెట్టడిగాడ్రా"

నన్ను కూడా అడిగాడ్రా ఏమో వీడబ్బసొమ్మడిగినట్టు"

"స్టూడెంట్లంటే ఏమనుకున్నాడో . పాపం" జాలిపడ్డాడొకడు

"ఇంతకుముందొడు స్టూడెంటంటే హడలి చచ్చేవాడ్రా"

"ఇప్పుడు నాలుగు తందామా" రోషంగా అన్నాడొకడు.

"అబ్బే వీడి లవర్ బాధపడుతుందిరా" అంటూ నవ్వుకుంటున్నారు ఇవన్నీ మామూలే అన్నట్టు ఆయనలాగే వెళుతున్నారు

"గురూ వీడి కడ్డపేరేమి?" అడిగాడొకడు ఇంకొకడు చెప్పాడు వాడు గట్టిగా అరిచాడు "మితంభొట్లు" అని ఇంకాగట్టిగా నవ్వుకొన్నారు

ఈవిధంగా పెట్టి పెట్టిలోను వినిపిస్తున్నాయి చివరి పెట్టిలో తప్ప. అక్కడ హిస్టరీ లెక్చరర్, ఇంకొందరు నిశ్శబ్దంగా వుండే విద్యార్థులు కొందరు మామూలు ప్యాసింజర్లు వున్నారు వారిలో రమేష్ ఒకడు

రైలు కదిలింది "అయ్యో నా ఫ్రెండింకా అక్కడే వున్నాడ్రా."

"అబ్బా డోంట్ వర్రీబ్రదర్ రైలాగుతుందిలే

రైలు కాస్త వేగం పుంజుకుంది చెయిన్ లాగారు రైలాగింది ఫ్రెండెక్కాడు రైలు మళ్ళీ కదిలింది జోకులు, ఈలలు, కేకలు, గంతులుతో రైలు అంతానిండింది ఒక్క ఆఖరుపెట్టి మినహా

ఒక చిన్న స్టేషన్ వచ్చింది హిస్టరీ లెక్చరర్ దిగిపోయారు అయినా ఆ పెట్టి నిస్పందదిగానే వుంది రైలు తక్కువ వేగంతో నే వెళ్తోంది.

దారిలో ఓ చెరుకు తోట కనిపించింది

"భాస్కరా చెరుకు తినాలని వుందిరా"

"దానికేమి హాయిగా తిను పో" అంటూ చెయిన్ లాగాడు వాడు పరుగెత్తుకుంటూ వెళ్ళి చెరుకు తెచ్చాడు

"మన ప్రకాష్ కొకపిచ్చి ఇవ్వరా!"

"ఒకపిచ్చేం ఖర్మ పది తీస్కో."

అంతే గుంపులు గుంపులుగా వెళ్ళి చెరుకుతోటపై బడ్డారు

చెరుకు తోట ధ్వంసం అయ్యింది

అప్పటికి సూర్యాస్తమయం కావస్తూంది చెరుకులన్ని తిన్నారు కొన్ని పారేశారు

"ఇంకా ఏమైనా తినాలనిపిస్తోంది గురూ"

"నీ ఆశ ఫలిస్తుంది శిష్యా"

"ఏమిట్రా"

"అదిగో వేరు శనగ"

"అయితే ఆపురైలు"


"అరె చెయిన్ లాగకనే రైలాగిందే"

'వేరేపెట్టిలో ని మన ఫ్రెండ్స్ చలవగురూ"

దబదబ దిగి చేనువైపు పరిగెత్తారు చేను ప్రక్కన ఓ గుడిశె వుంది మనుషు లెవరూ అగుపించలేదు అయినా వీరవి గమనించలేదు చేతి కందినన్ని శెనగ చెట్లు తీసుకున్నారు గుడిశెలో నుండి నలభై అయిదేళ్ళ వ్యక్తి విస్మయంతో చూచి క్రోధంతో ఓ విద్యార్థిని చేతికట్టెతో బాదాడు వాడు మూర్ఛపోయాడు చేను మీద వందల మంది పడ్డారు. వారిలో కొన్ని పదుల శరీరాలు ఆ ముసలి శరీరంపై బడ్డాయి. బాగా తన్నాయి. ముసలి శరీరం నిస్పృహతో కూలిపోయింది రెండు రక్త గాయాలు కూడా అయ్యాయి సూర్యుడు అస్తమించాడు

మళ్ళీ రైలు కదులుతోంది కొందరు వేరుశనక్కాయల్ని దాచిపెట్టు కొంటున్నారు

# ఇ·వేమన·పద్యాలు




బాలప్రాయంబునను ముక్తి బడయలేదు
వయసునందున కామంబు వదలబోదు
ముదిమియందున చింతలో ముక్తిగలదె
విశ్వదాభిరామ వినుర వేమ

...అంటున్నారు రమేష్ కూడా ఎడికెదు ...కోసం దాచుకొన్నాడు

అందరూ తిరుపతికి ఉదయం చేరుకున్నారు అక్కడ కొందరు దేవునివైపు మళ్ళారు

రాష్ట్ర సంఘాధ్యక్షుని వుపన్యాసం బ్రహ్మాండంగా సాగుతోంది ఆర్థికంగా వెనుకబడి, ఏ అధారములేని వృద్ధ రైతులకు కుల వివక్షత లేకుండా ఎంచను ఇవ్వాలి ఇది జరగని పక్షంలో మనం వుద్యమం తప్పక లేవదియాలి!" చప్పట్లు చరిచారు

ఎండనక వాననక, గాలనక శ్రమించి, చమటోడ్చి పనిచేసె పేద రైతులకు స్వంత భూమి లిస్తామని చెప్ప మన ప్రభుత్వ మేం చేస్తోంది?" అని బిగ్గరగా అరిచాడు

కొందరు గట్టిగా "వారినే దోపిడి చేస్తోంది!" అని అరిచారు

మళ్ళీ చప్పట్లు

## తీరని ఆకలి

ఆ సభ ఇరవైనాల్గవ తేది రాష్ట్ర వ్యాప్తంగా బంపే నిర్వహించాలని నిర్ణయించింది

కొన్ని విప్లవ గీతాలు పాడారు డాన్సులు కొన్నింటితో సభ ముగిసింది

అందరూ వెనక్కు వచ్చేశారు

★ ★ ★ ★

రమేష్ వూరికి వస్తున్నాడు

రమేష్ టౌన్ సమీపంగా వున్న పల్లెటూళ్లో వుంటున్నాడు ఏదో తెలీని విజయోత్సాహం మొఖంలో తొణికిస లాడుతోంది

ఊర్లో ఏదో జరిగినట్లు అందరూ గుంపులు గుంపులుగా వున్నారు కొందరు రమేష్ వైపు చూస్తూ "ప్చ్! పాపం" అని నిట్టూర్చారు అందరూ రమేష్ వైపు చూస్తున్నారు రమేష్‌కు వచ్చేటప్పుడు తండ్రినిచూసి రావాలన్న సంగతి అప్పుడు జ్ఞప్తికి వచ్చింది ఆ సందడిలో మరిచి పోయాడు గుండె లయ తప్పింది మనసు భయాన్ని శంకించింది వడివడిగా అడుగులేస్తూ ఇల్లు చేరాడు ఇంటి ముందు పెద్ద గుంపు వుంది

ఏం బాబూ వచ్చావా? సూణ్ణాయనా ఎంత పని జరిగిందో" ఓ ముసలవ్వ ఏడ్చింది

లోపలికి వంగి చూశాడు స్థాణువై పోయాడు చేతిలో వున్న బ్యాగు జారి పోయింది

మృత్యువుకు అతి చేరువన తన తండ్రి

"సూడు బాబు! ఎవరో కొట్టి శనగ చెట్లన్ని పిక్కొని పోయార్ట రాత్రి బాబుగోరు మనుసులు వచ్చి దించిపోయారు బతుకుతాడో లేదో శానాకట్టంగా వుంది బాబు' పక్కింటావిడంది

ఇపుడేదో నా మొగుడు నాటు వైద్యికం సేశాడు అందుకే కొంచెము కళ్ళు తెరిశాడు అందింకొకావిడ

తల్లి గట్టిగా ఏడుస్తూనే వుంది మూడ్రోజుల నుండి ఆకలితో అలమటిస్తున్న ఆ పాప అన్నయ్య ఏం తెచ్చాడోనని గబగబ బాగు తీసి చూసింది కర్చీఫ్ ముడివేసిన వేరుశనక్కాయలు తినడం ప్రారంభించింది తల్లి రమేష్‌వైపు ఏడ్వసాగింది రమేష్ చేతులు వణుకు తున్నాయి నాయకుని వుపన్యాసాలకు చప్పట్లు చరిచి వేడెక్కిన ఆ చేతుల మరిన్ని తల్లి వేడి కన్నీరు తడిపేసరికి అలా జరిగింది పాప అన్నీ తినేసింది కాని ఆకలి తరలేదు

తండ్రి ఆ రోజు రాత్రి టౌన్లో గల డాక్టర్ని బతిమాలి పిల్చుకొని వచ్చి చూపించాడు కొన్ని మందులు రాసిచ్చాడు అవి తీసుకొని రాపటాని రాత్రిక రాత్రే వెళ్ళాలని ఎంచింది తల్లి వారించింది ఆ రోజు రాత్రి ఆవేళప్పుడు వెళితే మందులు దొరకవని తల్లి చెప్పింది ఆమె కాస్త చదువుకొన్నదె

రేపు బంద్ అన్న సంగతి కూడా మరిచిపోయాడు రమేష్ ఇంట్లో మెతుకైనా వండలేదు ఎవరితోనో బదులు తీసుకొని టౌన్ కెళ్ళాడు బంద్ బ్రహ్మాండంగా వుంది ఏడ్చే పనయ్యింది ఏదో ఓ ప్రైవేటు డాక్టరు దగ్గిర కాళ్ళా వేళ్ళా బతిమాలి ఎలాగో మందులు తెచ్చాడు

తండ్రికి కాస్త నయ మనిపించింది మళ్ళీ గంజి నీళ్ళు ఇంట్లో అందరూ తాగుతున్నారు చుట్టు ప్రక్కల బదుల్లెక్కువయ్యాయి అందుకే ఎవరినీ అడగలేక ఇలా బతుకుతున్నారు

తర్వాత కొన్నాళ్ళకి

రైల్వే చార్జీలు పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు

అందుకు ఒకరోజు నిరసన దినంగా పాటించాలని సంఘ నాయకుడు పిలుపు నిచ్చాడు

మళ్ళీ ఫలితం లేనందును సమ్మె చేశారు

మళ్ళీ ఒక పెట్రోలు గూడ్సు రైలును పట్టాలు తప్పించారు మళ్ళీ ఏంతో పెట్రోలు, నష్టం, పెట్రోలు ధర పెంపు నిరసన, సమ్మె ఇలా ఇలా సాగిపోతోంది

పాపమింకా ఆకలి తీరలేదు □